చిన్నారి పాటకు స్పందించిన మోదీ

● రీట్వీట్ చేసిన కాపీపై ఆటోగ్రాఫ్



రాంనగర్, మే 10(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి కుమార్తె జశోధర 2023 డిసెంబర్ 9న దత్తాత్రేయ ఇంట్లో జరిగిన ఓ శుభకార్యంలో పాటపాడింది. ఈ పాటను దత్తాత్రేయ మోదీకి అదే రోజు ట్వీట్ చేశారు. మరుసటి రోజు చిన్నారిని పొగుడుతూ మోదీ రీట్వీట్ చేశారు. రీట్వీట్ చేసిన కాపీని శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో మోదీకి విజయలక్ష్మి చూపించి దానిపై ఆటోగ్రాఫ్‌ను తీసుకున్నారు. జశోధర పాడిన పాటను తాను చూశానని, ఆమెకు తన ఆశీస్సులు అని మోదీ తెలియజేసినట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. తాను రీట్వీట్‌ను మోదీకి చూపించగానే తనకు గుర్తుందని చెప్పడం సంతోషం కలిగిందన్నారు.

మేము చేసిన అభివృద్ధి చూసి ఓటేయండి

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే

- జడ్పీచైర్మన్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను ఎంతో అభివృద్ధి చేశా
- ఎంపీగా గెలిపిస్తే బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటా
- బీఆర్ఎస్ హయాంలో శివారు ప్రాంతాల అభివృద్ధి
- చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

ఇంటర్వ్యూ...

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను ఇపుడు ప్రజలు పదే పదే గుర్తుకు తెచ్చుకుంటున్నారని చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ పాలనలో అన్ని విధాలా విఫలమైందని.. ఏ ఒక్క హామీ సరిగా నెరవేర్చలేదన్నారు. గతంలో తమ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేయాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయన గురువారం 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై మాట్లాడారు. గతంలో తాను జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని.. ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఇంటర్వ్యూలో ఆయన ఏమన్నారంటే..

కాంగ్రెస్ చేసిందేమీ లేదు

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మా వైపే ఉన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ రాష్ట్ర ప్రజలకు ఇప్పటి వరకు చేసిందేమీ లేదు. పేరుకే గ్యారెంటీలు కానీ ఒక్కదాన్నీ ఇప్పటి వరకు నెరవేర్చలేదు. అందుకే ప్రజలు కూడా విసిగిపోయారు. ఎక్కడకు వెళ్లినా టీఆర్ఎస్ పాలనే బాగుందంటున్నారు. ఇచ్చిన హామీలు నెరవర్చేని కాంగ్రెస్ మళ్లీ ప్రజలను ఓటు అడిగే హక్కును కోల్పోయింది. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్, నీళ్ల కోసం జనం అల్లాడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. నగర, శివారు ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు తాగునీటి కోసం విలవిల్లాడుతున్నారు. రుణమాఫీ లేదు... రైతుబంధు లేదు... ఆడపిల్లలకు తులం బంగారం పథకం ఎక్కడకు పోయిందో తెలియదు. అధికార పార్టీ నేతల అబద్ధాలు, శుష్క వాగ్దానాలను ప్రజలు అర్థం చేసుకున్నారు. బీజేపీ కూడా ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం నడపాలని చూస్తోంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ఈ ప్రాంతానికి ఏ ఒక్క మంచి పనీ చేయలేదు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చుట్టూ కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు తీసుకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును గంగలో కలిపారు. రాష్ట్రం కోసం ఒక్క ప్రాజెక్టునూ బీజేపీ నేతలు తీసుకురాలేకపోయారు. అందుకే ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.



బడుగులకు బాసటగా ఉంటా...

చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్‌కు రుణపడి ఉంటాను. అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒక్కటైన చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి వెనుకబడిన వర్గానికి చెందిన నాకు పోటీ చేసే అవకాశం కల్పించారు. మాజీ మంత్రి కేటీఆర్, సబితారెడ్డి సహకారంతో పాటు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ముఖ్యనేతల సహకారంతో ఈ ఎన్నికల్లో విజయం సాధించబోతున్నాం. గత బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపించబోతున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే బడుగులకు బాసటగా ఉంటాను. నా జీవితమంతా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే పాటుపడ్డాను. అణగారిన వర్గాల కోసం ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. నాకు ఇక్కడ నుంచి ఎంపీగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత ప్రజలకు మరింత సేవ చేస్తాను. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కాలం పనిచేశాను. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఈ ప్రాంతంలో రోడ్లు, స్కూళ్లు నిర్మించడంతో పాటు తాగునీటి పథకాలను దాదాపు అన్ని గ్రామాల్లో అమలు చేసేందుకు కృషి చేశాను. నేను ఈ ప్రాంతం వాడిని. ఈ ప్రాంత ప్రజలకు కొన్ని దశాబ్దాల అనుబంధం ఉంది. మిగతా అభ్యర్థులను కూడా బేరీజు వేసుకుని ఎన్నికల్లో ఓటు వేయండి. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు అంతా ఇంతా కాదు. ప్రచారానికి ఎక్కడకు వెళ్లినా ప్రజలంతా ఉత్సాహంతో సభలకు వస్తున్నారు.

111 జీవో సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ శివార్లలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున కల్పించాం. కేటీఆర్ కృషితో ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ కొలువుదీరాయి. ఇందువల్ల లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు వచ్చాయి. అలాగే హిమాయత్‌సాగర్ పరీవాహక ప్రాంతంలో అమల్లో ఉన్న 111జీవో వల్ల స్థానికంగా 83 ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న ఈ ప్రాంతాలు ఈ జీవో వల్ల అభివృద్ధికి నోచుకోకపోవడంతో మా ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేసింది. గతంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవోను రద్దు చేయడంతో కొన్ని లక్షల మందికి ప్రయోజనం కలిగింది. ఈ ప్రాంతంలో భూములు ఉన్న రైతులు సంతోషపడ్డారు. ఇక ఉమ్మడి జిల్లాకు తాగు, సాగునీటిని అందించేందుకు రూపుదిద్దిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభమయ్యాయి. ఐటీ పార్కులు, ఇండస్ట్రియల్ పార్కులు, ఎన్నో ఏర్పాటు చేసి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాం. ఇలా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. వీటన్నింటినీ చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాను.

బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం

● కార్పొరేటర్ కారు అద్దాలు ధ్వంసం

యూసుఫ్‌గూడ, మే 10(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో ఇరు పార్టీల నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సంఘటనలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు కారు అద్దాలను కాంగ్రెస్ కార్యకర్తలు పగులకొట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శుక్రవారం కార్పొరేటర్ దేదీప్యరావు రెహ్మత్‌నగర్ వెళ్లేందుకు తన కారులో జవహర్‌నగర్ మసీదుగడ్డ మీదుగా వెళ్తోంది. అక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలు కనిపించడంతో ఆమె కారు ఆపి వారితో మాట్లాడేందుకు వెళ్లింది. ఇంతలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలను తిడుతున్నారని, ఎందుకు తమ కార్యకర్తలను తిడుతున్నావని అడిగితే తనను కూడా అసభ్యంగా మాట్లాడారని, ఆపి ఉన్న తన కారు అద్దాలు పగులకొట్టారని, యూసుఫ్‌గూడకు చెందిన అజ్జు, ఖాలిద్ అనే వారు ఉన్నారని ఆమె పోలీసులకు ఫిర్యాదులో తెలిపింది.



ఘర్షణలో పగిలిపోయిన కార్పొరేటర్ దేదీప్యరావు కారు అద్దాలు

గురువారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ డివిజన్ ఎస్ఆర్ఆర్ పురం రోడ్‌షో స్థానికంగా వాతావరణం వేడెక్కించింది. ఎస్ఆర్ఆర్ పురంలోని మసీదు ప్రాంగణంలోని చిల్లాలోకి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అతడి అనుచరులు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు హడావిడితో అక్కడ వాతావరణం గందరగోళంగా ఉండడంతో మసీదు ఇమామ్ ఇక్కడ నమాజ్ చేసే సమయం కాబట్టి గోల చేయొద్దని విన్నవించారు. అయినా కార్యకర్తలు ఆగలేదు. ఈ తరుణంలో కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఈ విషయంపై పోలీసులతో కావాలనే ఈ గందరగోలం చేస్తున్నారని, పార్టీ కండువాలు వేసుకుని మసీదు ప్రాంగణంలో ప్రవేశించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, దీనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ విషయంపై మసీదు ఇమామ్ బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు విజయసింహారెడ్డి ఇటీవల అత్యాచారం కేసులో బెయిల్‌పై వచ్చి హైటెక్ హోటల్ సమీపంలో జరిగిన ర్యాలీలో మహిళలను చూసి మీసం తిప్పారు. ఇది చూసిన మహిళలు కోపంతో చెప్పలు విసిరారు. ఈ సంఘటనపై బోరబండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో కూడా దేదీప్యరావుపై యూసుఫ్‌గూడలో మహిళలు దాడి చేశారు.



బసవేశ్వరుడి వద్ద మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి

బసవేశ్వరుడి జయంతి

ఖైరతాబాద్, మే 10(ఆంధ్రజ్యోతి): బసవేశ్వరుడు బోధించిన నియమాలు సర్వ మానవాళి అనుచరించదగినవని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. మహాత్మా బసవ జయంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఇందులో నాయకులు మహేందర్‌బాబు, మధుకర్‌యాదవ్, బాల్‌కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ కార్యదర్శి రాజ్‌కుమార్, బీజేపీ నాయకురాలు వీణా మాధురి, నిర్వాహక వీరశైవ లింగాయత్ సంఘం రాష్ట్ర కోశాధికారి రాచప్ప, ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, ప్రతినిధులు శివచరణ్, భీమ్ తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న బీఎస్పీ అభ్యర్థులు, పార్టీ నాయకులు

బీఎస్పీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

పంజాగుట్ట, మే 10(ఆంధ్రజ్యోతి): దేశంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)తోనే సాధ్యమని ఆ పార్టీ హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల అభ్యర్థులు కె.ఎస్.కృష్ణ, డాక్టర్ దండెపు బస్వానందం అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.దయానంద్ రావు, కార్యదర్శి పి.బాల్ రాజ్‌తో కలిసి వారు మాట్లాడారు. రాష్ట్రంలో 15 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ తరుపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, కేంద్రంలో తమ పార్టీ సహకారంతోనే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని, తమ పార్టీ అధినేత్రి మాయావతిని ప్రధానమంత్రిని చేయాలని కోరుతామన్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలు ఒక్కటి కూడా హేతుబద్ధమైనవి కావని అన్నారు. భారత రాజ్యాంగన్నే మేనిఫెస్టోగా ఉన్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు ఏ.రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వైన్ షాపులో మద్యం సీసాలను పరిశీలిస్తున్న పోలీసులు

వైన్‌షాపులపై నిఘా

యూసుఫ్‌గూడ, మే 10(ఆంధ్రజ్యోతి): పోలింగ్ తేదీ దగ్గర పడుతోంది. ఓటర్లను ప్రలోభ పరుచుకునేందుకు రాజకీయ నేతలు మద్యం, డబ్బుతో తమ వైపు తిప్పుకొనేందుకు ఎవరి వ్యూహాలు వారు చేస్తున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు తమ విధుల్లో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ సీఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వైన్‌షాపులను తనిఖీ చేశారు. ఒక్కోవ్యక్తికి నిర్ణీత మద్యం మాత్రమే ఇస్తున్నారా.. లేక బల్క్‌గా అమ్మకాలు చేశారా అనే అంశంపై దృష్టి సారించారు. అంతే కాకుండా వైన్‌షాపుల వద్ద మద్యం తాగేవారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 5గంటలకు వైన్ షాపులు మూసివేస్తారు. మళ్లీ 13వ తేదీ పోలింగ్ ముగిసిన తరువాత తెరవడానికి అనుమతి ఉంది. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆఫ్టర్ 9 పబ్‌ను అమీర్‌పేట ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేవని పబ్‌ను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



క్యాలెండర్ ఆవిష్కరణలో చాంద్‌బాషా, పరెల్ల రాజు

లలిత కళాసమితి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ


చిలకలగూడ, మే 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్, లలిత కళాసమితి తెలుగు క్యాలెండర్‌ను సమితి జాయింట్ సెక్రటరీ చాంద్ బాషా శుక్రవారం సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. తిథి, వార, నక్షత్రాలు, పర్వదినాలు, పండుగలతో కూడిన క్యాలెండర్‌ను మంత్రి భుజంగరావు రూపకల్పన చేశారు. ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను సమితి సభ్యులకి అందజేస్తారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ



భగత్ సింగ్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి



కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎర్రగడ్డ, మే 10(ఆంధ్రజ్యోతి): సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడుతోందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆరు గ్యారెంటీల్లో మెజారిటీ హామీలను నాలుగు నెలల్లోనే నెరవేర్చామని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పవనాలు విస్తున్నాయని పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్ మహమ్మదీయ మసీదు ప్రాంతంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎప్పటికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని దానం నాగేందర్ హామీ ఇచ్చారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. దానం నాగేందర్ అత్యధిక మెజారిటీ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దానం నాగేంద్ర తరఫున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి నరసింగ రావు ఆధ్వర్యంలో ఫిలింనగర్ లోని ఇందిరా నగర్‌లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోహన్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి.రవిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



సమ్మేళన సభలో మాట్లాడుతున్న దానం నాగేందర్

కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమే..

కేంద్రంలో ఈసారి ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్ అన్నారు. శుక్రవారం ఆమె ఫిలింనగర్‌లోని భగత్‌సింగ్ కాలనీ, మాగంటి కాలనీలో కాంగ్రెస్ నేత, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

దానం గెలుపు ఖాయం

ఎర్రగడ్డ: అత్యధిక మెజారిటీతో దానం నాగేందర్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి పుష్పలీల అన్నారు. శుక్రవారం ఆమె ఎర్రగడ్డలోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి బండ సూరి ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం దానం నాగేందర్‌ను కలిసి విజయం మనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్కె ఆకాష్, ఏ యాదగిరి యాదవ్, పీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సనత్‌నగర్: దానం నాగేందర్ విజయం కోసం మర్రి ఆదిత్య రెడ్డి సనత్‌నగర్ డివిజన్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు.

యూసుఫ్‌గూడ: దానం నాగేందర్‌ను గెలిపించాలని బోరబండ డివిజన్ ఎస్ఆర్టీనగర్‌లో కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ఇంటింటి ప్రచారం చేపట్టారు. కృష్ణనగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాసనాల గాలయ్య తదితరులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

కులగణన కాంగ్రెస్‌తోనే సాధ్యం

ముషీరాబాద్: దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదేష్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో అందారా హాల్‌లో నిర్వహించిన పద్మాశాలి ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్యఅతిథి గాహాజరై మాట్లాడారు. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని దానం డిమాండ్ చేశారు. హస్తం గుర్తుకు ఓటేసి సికింద్రాబాద్ ఎంపీగా తనను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, అజారుద్దీన్, యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అరవిందుకుమార్ యాదవ్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపించండి.. అండగా ఉంటా

● బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్

ముషీరాబాద్, మే 10(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఎంపీగా గెలిపిస్తే అండగా ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్‌లో బడీ మసీదు వద్ద ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రార్థనలు ముగించుకొని మసీదు నుంచి బయటకొచ్చిన ముస్లింలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. పేద ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకులు పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎన్నికల ప్రచారంలో కేటీఆర్‌పై రాళ్లతో దాడిచేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, మైనారిటీ కమిటీ నాయకుడు షరీఫ్, మీడియా సెల్ ఇన్‌చార్జి ఎం.ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



భోలక్‌పూర్ బడీ మసీద్ వద్ద కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : తలసాని

రెజిమెంటల్‌బజార్: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మోండా డివిజన్ పాట్ మార్కెట్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావును గెలిపించాలన్నారు.

పాట్‌మార్కెట్ జువెల్లర్స్ అసోసియేషన్ మద్దతు

పద్మారావు గౌడ్‌కు మోండా డివిజన్ పాట్ మార్కెట్ జువెల్లర్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు తెలిపారు. ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ జైన్,సెక్రటరీ సురేష్ కొటారి, ఉపాధ్యాక్షులు ఉత్తమ్ కఠారియా, జాయింట్ సెక్రటరీ హిమాన్షు బాప్నా పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ: రెహ్మత్‌నగర్ డివిజన్ రాజీవ్‌నగర్ నుంచి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ర్యాలీగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నజీర్, ఫయాజ్, నాగరాజు, అరుణ్, చోటు, లియాఖత్ అలీ, బషీర్ పాల్గొన్నారు.

గుర్తింపుకార్డులు లేని వారిని అనుమతించొద్దు

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, మే 10 (ఆంధ్రజ్యోతి): గుర్తింపుకార్డులు లేని ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్వాన్, బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లలోని పోలింగ్ కేంద్రాలను, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్, చార్మినార్ డీఆర్‌సీ సెంటర్లలోని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల్లో పోలింగ్ ముందు రోజు సిబ్బంది ఉండేందుకు గదులను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తయిన వెంటనే బాక్స్‌లను, హోమ్ ఓటింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని సూచించారు.

మహిళా శక్తికి మోదీ పెద్దపీట

● సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి

బంజారాహిల్స్, మే 10(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ఆధ్వర్యంలో పదేళ్లలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం గణనీయంగా పెంచారని, ఎన్నడూ లేని విధంగా మహిళా శక్తికి పెద్దపీట వేశారని సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జూటూరు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నిర్వహించిన మహిళా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలను అన్ని రకాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి చేస్తున్నామని, మరింత తోడ్పాటు అందించే దిశగా అడుగులు వేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఫౌండర్ సభ్యులు కాట రాజ్ రాజ్‌కుమార్, పాదురి కరుణ, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి

కిషన్‌రెడ్డికి మద్దతుగా టీడీపీ ప్రచారం

సనత్‌నగర్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా సనత్‌నగర్ టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాట్రగడ ప్రసూన తెలంగాణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్ కుమార్ కార్యకర్తలతో కలిసి సనత్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు కానురి జయశ్రీ, యాదగిరి, మల్లేష్, రవి, శ్యామ్, శ్రీనివాస్ యాదవ్,దేవి, బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, అశోక్‌యాదవ్, వరప్రసాద్ పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న తెలంగాణ క్రైస్తవ సంఘాల జేపీసీ నాయకులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మద్దతు

పంజాగుట్ట, మే 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడిన బీఆర్ఎస్ పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలంగాణ క్రైస్తవ సంఘాల జేఏసీ ప్రకటించింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ అధ్యక్షుడు ఎం.సాల్మన్ రాజు, జి.డేవిడ్ శాంత్ రాజ్, తదితరులు మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు క్రైస్తవులను పట్టించుకోలేదని, కేసీఆర్ పాలనలో తాము సంతోషంగా ఉన్నామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల్లో క్రైస్తవులపై 24కు పైగా దాడి జరిగిన ఘటనలు ఉన్నాయన్నారు. తాము బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు జి.జే రవి, ఆండ్రూ జేవియర్, అబ్రహం, పి.డేనియల్, జె. శాంసన్, జి.ప్రకాష్, వి.రవికుమార్, సూరిబాబు, రాజేష్, దయాకర్ పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న విభిన్న సామర్థ్యం ఉన్న న్యాయవాదుల సంఘం నాయకులు

కాంగ్రెస్‌కే మా మద్దతు

పంజాగుట్ట, మే 10(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని విభిన్న సామర్థ్యం గల న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.కొమరయ్య ప్రకటించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి,వివిధ సంఘాల నాయకులు కె.ప్రవీణ్ కుమార్, డాక్టర్ నారా నాగేశ్వరరావు, సుధాకర్ వర్మ, తదితరులతో కలిసి మాట్లాడారు. ఇప్పటికే తమ అసోసియేషన్ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కుటుంబాలను కలిసి మనకు మంచి చేసిన పార్టీని ఎన్నుకుందామని ప్రచారం నిర్వహించినట్టు చెప్పారు. సమావేశంలో సంఘం నాయకులు జంగయ్య, దేవేందర్,సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకుందాం

పంజాగుట్ట, మే 10(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకుందామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 54 లక్షల జనాభా ఉందని, మరో 8 నుంచి పది లక్షల వరకు కాపులు ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీజేపీ ధర్మపురి అరవింద్(నిజామాబాద్), బండి సంజయ్ కుమార్(కరీంనగర్), బీఆర్ఎస్ పార్టీ బాజిరెడ్డి గోవర్ధన్(నిజామాబాద్), గాలి అనీల్ కుమార్(జహీరాబాద్), కాంగ్రెస్ పార్టీ దానం నాగేందర్(సికింద్రాబాద్)కు ఎంపీ టికెట్లు, తీన్మార్ మల్లన్నకు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చిందని, ఒక్క నిజామాబాద్ నియోజకవర్గం తప్ప పోటీలో ఉన్న తమ సామాజిక వర్గం అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. నిజామాబాద్ నుంచి తమ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు పోటీలో ఉన్నారని, అక్కడి వారు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ నుంచి బరిలో ఉన్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆకుల రవీందర్‌రావు, కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బండారి లత,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ పటేల్, కార్యదర్శి తెల్ల హరికృష్ణ పటేల్,నాయకులు డి. శివపటేల్, రాజబాబు, కోడారి వెంకట్ పటేల్, భూపతి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు



● మోతీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఖడ్గం బహూకరిస్తున్న మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, ఎర్రగడ్డ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు గూడూరి శ్రీధర్ రెడ్డి, కమ్మ సంఘం నాయకులు కే మహేందర్, నాగరాజు, ఆలపాటి లక్ష్మీనారాయణ, రాహుల్ దేశ్ పాండే, అనంతలక్ష్మి - ఎర్రగడ్డ, మే 10(ఆంధ్రజ్యోతి)





● ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోదీ బీజేపీ జన సభకు యూసుఫ్‌గూడ నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్తున్న బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, చంద్రమోహన్

● ప్రధాని మోదీ సభకు ఖైరతాబాద్ నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్తున్న బీజేపీ శ్రేణులు - యూసుఫ్‌గూడ/ఖైరతాబాద్,మే 10(ఆంధ్రజ్యోతి)

కాంగ్రెస్‌కు ప్రైవేట్ ఉద్యోగుల మద్దతు

పంజాగుట్ట, మే 10 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గందం రాములు ప్రకటించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. దేశంలో రిజర్వేషన్లను తీసివేసే ప్రయత్నం జరుగుతోందని, రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. గడిచిన పది సంవత్సరాలుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సునీతా మహేందర్ రెడ్డితో పాటు మిగతా 16 మంది అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కె.ఉదయ్ కాంత్, సంఘం వివిధ విభాగాల నాయకులు శ్రీకాంత్, అజయ్ కార్తీక్, డాక్టర్ ప్రకాష్, తయ్యాబా సుల్తానా ధనలక్ష్మి, నరేందర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం నాయకులు

మసీదుల వద్ద ప్రచారం



ఖైరతాబాద్‌లోని కుతుబ్‌షాహి మసీదులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఖైరతాబాద్, మే 10(ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు వచ్చిన చివరి శుక్రవారం కావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మైనారిటీ ఓటర్లను ఆకట్టుకుంటూ మసీదుల వద్ద ప్రచారం నిర్వహించాయి. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు మసీదుల్లో, చర్చీల్లో ఈ రెండు పార్టీలు కరపత్రాలు అందిస్తూ తమ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఖైరతాబాద్‌లోని కుతుబ్‌షాహి మసీదు వద్ద కాంగ్రెస్ నాయకులు కరపత్రాలను అందజేసి ఓట్లను అభ్యర్థించారు. ఎంఎస్ మక్తా, సోమాజిగుడ, తదితర ప్రాంతాల్లో సైతం మసీదుల వద్ద ప్రచారం చేశారు. ఖైరతాబాద్‌లోని ఎల్ఈఎఫ్ చర్చి, లక్డీకాపూల్‌లోని లూథరన్ చర్చి, చింతలబస్తీలోని ఆరోగ్యమాత చర్చిల వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రచారం నిర్వహించారు.

'మహిళా శక్తికి తిరుగులేదు'

చిక్కడపల్లి, మే 10(ఆంధ్రజ్యోతి): మహిళా శక్తికి ఏ రంగంలోనూ తిరుగు లేదని సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీధరం హైమవతి, రాఘవయ్య సంస్మరణార్థం శుక్రవారం త్యాగరాయ గానసభలో నారీశక్తి పురస్కార ప్రదానసభ జరిగింది. నరసింహారావు, నటుడు ప్రదీప్, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు గాయనీమణులు జ్యోతిర్మయి, సాయిసింధూర, శారదరాజా, స్వప్న, రజనిలకు నారీ శక్తి పురస్కారాలు బహూకరించారు. సంస్థ స్థాపకుడు రామసుబ్రహ్మణ్యం నిర్వహణలో సురేఖ, మధిర, భువనేశ్వరి, త్రినాథరావు అలనాటి, నేటి సినీ పాటలు గానం చేశారు. సంస్థ అధ్యక్షులు ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు

ఆర్. కృష్ణయ్యపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

● తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

తార్నాక, మే 10 (ఆంధ్రజ్యోతి) : శ్రీకాళహస్తిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్.కృష్ణయ్యపై దాడిని ఖండిస్తూ శుక్రవారం బీసీ విద్యార్థి సంఘాల నాయకులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నల్ల రిబ్బన్లతో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆర్.కృష్ణయ్యపై దాడి అప్రజాస్వామికమని తీవ్రంగా మండిపడ్డారు. ఆర్.కృష్ణయ్యపై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించడంతో పాటు, భారత ఎన్నికల సంఘం వెంటనే స్పందించి ఆర్. కృష్ణయ్యకు భద్రతను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్, నర్సింహ్మా గౌడ్, రాందేవ్, ప్రీతం, సాయి, దివ్య, సంగీత, శేఖర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మేము చేసిన అభివృద్ధి చూసి ఓటేయండి

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే

- జడ్పీచైర్మన్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను ఎంతో అభివృద్ధి చేశా
- ఎంపీగా గెలిపిస్తే బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటా
- బీఆర్ఎస్ హయాంలో శివారు ప్రాంతాల అభివృద్ధి
- చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)



ఇంటర్వ్యూ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను ఇపుడు ప్రజలు పదే పదే గుర్తుకు తెచ్చుకుంటున్నారని చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ పాలనలో అన్ని విధాలా విఫలమైందని.. ఏ ఒక్క హామీ సరిగా నెరవేర్చలేదన్నారు. గతంలో తమ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేయాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయన గురువారం 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై మాట్లాడారు. గతంలో తాను జడ్పీ ఛైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని.. ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఇంటర్వ్యూలో ఆయన ఏమన్నారంటే..

కాంగ్రెస్ చేసిందేమీ లేదు

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మా వైపే ఉన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ రాష్ట్ర ప్రజలకు ఇప్పటి వరకు చేసిందేమీ లేదు. పేరుకే గ్యారెంటీలు కానీ ఒక్కదాన్నీ ఇప్పటి వరకు నెరవేర్చలేదు. అందుకే ప్రజలు కూడా విసిగిపోయారు. ఎక్కడకు వెళ్లినా టీఆర్ఎస్ పాలనే బాగుందంటున్నారు. ఇచ్చిన హామీలు నెరవర్చేని కాంగ్రెస్ మళ్లీ ప్రజలను ఓటు అడిగే హక్కును కోల్పోయింది. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరెంట్, నీళ్ల కోసం జనం అల్లాడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. నగర, శివారు ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు తాగునీటి కోసం విలవిల్లాడుతున్నారు. రుణమాఫీ లేదు... రైతుబంధు లేదు... ఆడపిల్లలకు తులం బంగారం పథకం ఎక్కడకు పోయిందో తెలియదు. అధికార పార్టీ నేతల అబద్ధాలు, శుష్క వాగ్దానాలను ప్రజలు అర్థం చేసుకున్నారు. బీజేపీ కూడా ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం నడపాలని చూస్తోంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ఈ ప్రాంతానికి ఏ ఒక్క మంచి పనీ చేయలేదు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చుట్టూ కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు తీసుకువచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును గంగలో కలిపారు. రాష్ట్రం కోసం ఒక్క ప్రాజెక్టునూ బీజేపీ నేతలు తీసుకురాలేక పోయారు. అందుకే ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

బడుగులకు బాసటగా ఉంటా...

చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్‌కు రుణపడి ఉంటాను. అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒక్కటైన చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి వెనుకబడిన వర్గానికి చెందిన నాకు పోటీ చేసే అవకాశం కల్పించారు. మాజీ మంత్రి కేటీఆర్, సబితారెడ్డి సహకారంతో పాటు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ముఖ్యనేతల సహకారంతో ఈ ఎన్నికల్లో విజయం సాధించబోతున్నాం. గత బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపించబోతున్నాయి. ప్రతిష్టాత్మకమైన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే బడుగులకు బాసటగా ఉంటాను. నా జీవితమంతా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే పాటుపడ్డాను. అణగారిన వర్గాల కోసం ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. నాకు ఇక్కడ నుంచి ఎంపీగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత ప్రజలకు మరింత సేవ చేస్తాను. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కాలం పనిచేశాను. ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఈ ప్రాంతంలో రోడ్లు, స్కూళ్లు నిర్మించడంతో పాటు తాగునీటి పథకాలను దాదాపు అన్ని గ్రామాల్లో అమలు చేసేందుకు కృషి చేశాను. నేను ఈ ప్రాంతం వాడిని. ఈ ప్రాంత ప్రజలకు కొన్ని దశాబ్దాల అనుబంధం ఉంది. మిగతా అభ్యర్థులను కూడా బేరీజు వేసుకుని ఎన్నికల్లో ఓటు వేయండి. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు అంతా ఇంతా కాదు. ప్రచారానికి ఎక్కడకు వెళ్లినా ప్రజలంతా ఉత్సాహంతో సభలకు వస్తున్నారు.

111 జీవో సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ శివార్లలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున కల్పించాం. కేటీఆర్ కృషితో ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ కొలువుదీరాయి. ఇందువల్ల లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు వచ్చాయి. అలాగే హిమాయత్‌సాగర్ పరీవాహక ప్రాంతంలో అమల్లో ఉన్న 111జీవో వల్ల స్థానికంగా 83 ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న ఈ ప్రాంతాలు ఈ జీవో వల్ల అభివృద్ధికి నోచుకోకపోవడంతో మా ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేసింది. గతంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవోను రద్దు చేయడంతో కొన్ని లక్షల మందికి ప్రయోజనం కలిగింది. ఈ ప్రాంతంలో భూములు ఉన్న రైతులు సంతోషపడ్డారు. ఇక ఉమ్మడి జిల్లాకు తాగు, సాగునీటిని అందించేందుకు రూపుదిద్దిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభమయ్యాయి. ఐటీ పార్కులు, ఇండస్ట్రియల్ పార్కులు, ఎన్నో ఏర్పాటు చేసి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాం. ఇలా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. వీటన్నింటినీ చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాను.

ఎంపీగా గెలిపించండి.. అండగా ఉంటా

● బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్

ముషీరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఎంపీగా గెలిపిస్తే అండగా ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్‌లో బడీ మసీదు వద్ద ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రార్థనలు ముగించుకొని మసీదు నుంచి బయటకు వచ్చిన ముస్లింలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. పేద ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకులు పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎన్నికల ప్రచారంలో కేటీఆర్‌పై రాళ్లతో దాడిచేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు, మైనారిటీ కమిటీ నాయకుడు షరీఫ్, మీడియాసెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముఠా జైసింహ, బింగి నవీన్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్

కారు గుర్తుకే ఓటు వేయండి

చిలకలగూడ : మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత శుక్రవారం డివిజన్ పరిధిలోని వై.జంక్షన్, కిందిబస్తీ తదితర ప్రాంతాలలో కార్యకర్తలతో కలిసి పర్యటించి కారు గుర్తుకి ఓటువేసి పద్మారావుగౌడ్‌ని గెలిపించాలని కోరారు.



భోలక్‌పూర్ బడీ మసీద్ వద్ద కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్



చిలకలగూడ బడే మసీద్ మహిళా ప్రేయర్ హాల్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

● మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి

కాప్రా, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉండి మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి శుక్రవారం హెచ్‌బీ కాలనీలో ఆయన ప్రచారం నిర్వహించారు. జై తెలంగాణ, జై కేసీఆర్, కారుగుర్తుకే మన ఓటు నినాదాలతో ప్రచారం హోరెత్తించారు. పాదయాత్ర చేస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజల అండదండలు, ఆదరాభిమానాలే తనను గెలిపిస్తాయన్నారు. 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సమర్థవంతుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ప్రజా సమస్యలపై లోక్‌సభలో గళమెత్తుతారన్నారు. మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు జంపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటు మాది.. అభివృద్ధి బాధ్యత నాది

మల్లాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, మల్కాజ్‌గిరి అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి పాదయాత్ర చేశారు. నాచారం ప్రధాన రహదారి నుంచి భవానీనగర్, ఓల్డ్ మల్లాపూర్ మీదుగా పాదయాత్ర కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చిన కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకోవాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు వలస వచ్చి ఇక్కడి ప్రజలపై పెత్తనం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పాతికేళ్లుగా జనం మధ్యలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నానని, ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

వంశతిలక్ వినూత్న ప్రచారం

సికింద్రాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చానంటూ సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారం వినూత్నంగా నిర్వహిస్తున్నారు బీజేపీ అభ్యర్థి వంశాతిలక్. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణతో కలిసి శుక్రవారం 5వ వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. వార్డులోని కీలకమైన నేతలు, ఓటర్లు, కాలనీల సంఘాల ప్రతినిధులను విడివిడిగా కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. కాగా విద్యావంతుడైన వంశతిలక్‌ను అసెంబ్లీకి పంపితే కంటోన్మెంట్ సమస్యలను శీఘ్రగతిన పరిష్కరిస్తారని, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని రామకృష్ణ ఓటర్లకు భరోసా ఇచ్చారు. మోదీ నాయకత్వాన్ని దేశ వ్యాప్తంగా ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని మోదీ చరిష్మాతో మల్కాజిగిరి లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ సీటును కమలం పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.



జె.రామకృష్ణతో స్కూటర్‌పై తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి వంశతిలక్

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

● టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

తార్నాక, మే 10 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటునందించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. ఓయూ విద్యార్థి నాయకులతో కలిసి శుక్రవారం చనగాని దయాకర్ ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లను ఎత్తివేసి బడుగు, బలహీనవర్గాలను దెబ్బతీసేవిధంగా బీజేపీ కుట్రలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గత పది సంవత్సరాలుగా జాతీయ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఆదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నాడని ఆరోపించారు. శాంతి సామరస్యంతో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ శాంతిభద్రతల సమస్యను సృష్టించి తెలంగాణ ప్రతిష్టను దిగజార్చేవిధంగా వ్యవహరిస్తుందన్నారు. బీసీ వ్యతిరేకి అయిన ప్రధానమంత్రి నరేంద్ర మోదిని చిత్తుగా ఓడించి, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మెడ శ్రీను, చంద్రశేఖర్ వినయ్, సాయి, ఓంకార్‌గౌడ్, పాండు, సతీష్ యాదవ్, చందు గౌడ్, శ్రవణ్ యాదవ్ పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎర్రగడ్డ, మే 10 (ఆంధ్రజ్యోతి): సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడుతోందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆరు గ్యారెంటీల్లో మెజారిటీ హామీలను నాలుగు నెలల్లోనే నెరవేర్చామని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పవనాలు విస్తున్నాయని, పార్టీ విజయం ఖాయమన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్ మహమ్మదీయ మసీదు ప్రాంతంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎప్పటికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని దానం నాగేందర్ హామీ ఇచ్చారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. దానం నాగేందర్ అత్యధిక మెజారిటీ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దానం నాగేంద్ర తరపున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి నరసింగరావు ఆధ్వర్యంలో ఫిలింనగర్‌లోని ఇందిరా నగర్‌లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోహన్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి.రవిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


ఎర్రగడ్డలో ప్రచారంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్

వచ్చేది ఇండియా కూటమే..

కేంద్రంలో ఈసారి ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్ అన్నారు. శుక్రవారం ఆమె ఫిలింనగర్‌లోని భగత్‌సింగ్ కాలనీ, మాగంటి కాలనీలో కాంగ్రెస్ నేత, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బీఎస్.రెడ్డి, ఎ.వెంకటేష్ నాయక్, డి.వెంకటస్వామి, వెంకటేష్, రామచంద్రయ్య, శేఖర్, లింగాచారి పాల్గొన్నారు.


అడ్డగుట్ట డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదం సంతోష్

కాంగ్రెస్ విజయం కోసం మర్రి ఆదిత్య రెడ్డి ప్రచారం

సనత్‌నగర్ : కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ విజయం కోసం మర్రి ఆదిత్యరెడ్డి సనత్‌నగర్ డివిజన్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెక్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భగత్ సింగ్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్


సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పలు బస్తీలో పర్యటించి కరపత్రాలు పంచుతున్న సీపీఎం నగర కార్యదర్శి వెంకటేష్, సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి అజయ్ బాబు తదితరులు

జీహెచ్‌ఎంసీలో కంటోన్మెంట్ విలీనం కాకుండా బీజేపీ నేత అడ్డుకోవడం సరికాదు

● కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్

మారేడుపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో కంటోన్మెంట్ బోర్డును విలీనం కాకుండా స్థానిక నామినేటెడ్ బోర్డు మెంబర్ అడ్డుకుంటున్నారని కంటోన్మెంట్ వికాస్‌మంచ్ నాయకులు ఎబుల్, స్కఇ రవీందర్, అంబాల శ్రీనివాస్‌లు ఆరోపించారు. శుక్రవారం మారేడుపల్లి సెకెండ్ లక్ష్మీనగర్‌లోని వికాస్ మంచ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బీజేపీకి ఓటు వేస్తే కంటోన్మెంట్ అభివృద్ధి కుంటుపడుతుందని, ఓటర్లు వివేకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్ జీహెచ్‌ఎంసీలో విలీనం చేసి అభివృద్ధికి సహకరిస్తానని వాగ్దానం చేస్తుండగా, మరోపక్క నామినేటెడ్ సభ్యుడు, బీజేపీ నాయకుడు రామకృష్ణ మంత్రి కిషన్‌రెడ్డి ద్వారా జీహెచ్‌ఎంసీలో విలీనం కావద్దని సిఫార్సు లెటర్ ద్వారా అభ్యంతరాలు చేస్తూ అడ్డుకోవడం సోచనీయమని ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ గాని, ట్యాక్సు విషయంలో గాని, నీటి సరఫరా విషయంలో గాని, అన్ని విషయాల్లో కంటోన్మెంట్‌కు వివక్షత జరుగుతుందని, అభివృద్ధికి నోచుకోవడంలేదని కంటోన్మెంట్ వికాస్‌మంచ్ పోరాటం చేస్తుండగా, అందుకు భిన్నంగా బీజేపీ నాయకులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ని కుట్రలు చేసినా నివేదిత విజయం ఖరారు


మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదితదేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత గెలుపుకోసం శుక్రవారం మర్రి రాజశేఖర్‌రెడ్డి కంటోన్మెంట్‌లో నివేదితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బోయినపల్లి సౌజన్యకాలనీలోని బీఆర్‌ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాధం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళానేతలు, పాల్గొన్నారు.

నివేదితను భారీ మెజారిటీతో గెలిపించండి

తిరుమలగిరి: కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీల ఆధ్వర్యంలో గురువారం రాత్రి లోతుకుంటలో ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ జనగర్జన సభలో కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతో అభివృద్ధి చేశారని.

ఆయన కూతురు నివేదితను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.


తలసాని సతీమణి స్వర్ణకు ఎన్నికల కరపత్రం అందచేస్తున్న నివేదిత

లలిత కళాసమితి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరణలో చాంద్‌బాషా, సరెళ్ల రాజు

చిలకలగూడ, మే 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్, లలిత కళాసమితి తెలుగు క్యాలండర్‌ను సమితి జాయింట్ సెక్రటరీ చాంద్ బాషా శుక్రవారం సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. తిథి, వార, నక్షత్రాలు, పర్వదినాలు, పండుగలతో కూడిన క్యాలండర్‌ను మంత్రి భుజంగరావు రూపకల్పన చేశారు. ప్రతి సంవత్సరం క్యాలండర్‌ను సమితి సభ్యులకి అందజేస్తారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్

సికింద్రాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): గడిచిన పదిహేను సంవత్సరాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సామాజిక సేవ చేస్తున్నానని, ఒక్కసారి ఆదరించి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ అన్నారు. 6వ వార్డులోని సిక్‌విలేజీ, తాడ్‌బంద్ ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పాదయాత్ర చేశారు. ఇంటింటికీ తిరిగి, హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాల మెరుగుకు, దీర్ఘకాలిక ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో ఎవ్వరూచేయని విధంగా కంటోన్మెంట్‌లోని కాలనీలు, బస్తీల రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీగణేష్


సిక్‌విలేజీలో పాదయాత్ర చేస్తున్న శ్రీగణేష్

తిరుమలగిరి: కంటోన్మెంట్ వార్డ్-7 పరిధిలో కాలనీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు రవి కాలనీ పార్క్‌లో మల్లికార్జున్‌రావు నర్సింహుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా నన్ను, మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్నికల అబ్జర్వర్ లక్ష్మణ్‌రావ్ గౌడ్ పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల


మచ్చబొల్లారం డివిజన్‌లోని కాలనీ సభ్యులతో సమావేశమైన ఈటల

మచ్చబొల్లారం, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభకు తనను ఆశీర్వదించి గెలిపించినట్లైతే అభివృద్ధి చేసి చూపిస్తానని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని పలు కాలనీ సభ్యులతో శుక్రవారం ఈటల సమావేశమయ్యారు. ఎన్నికలకు 3 రోజులే సమయం ఉన్నందున ప్రతి ఇంటి తలుపు తట్టి బీజేపీకి ఓటు వేసేలా ఓటర్లను అభ్యర్థించాలని కార్యకర్తలకు, నాయకులకు హితవు పలికారు. ప్రధాని మోదీ దేశానికి ఎనలేని కృషి చేశారని, ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం తథ్యమని, మల్కాజిగిరి ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని ఎప్పుడో నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. నెల రోజులకు పైగా నా వెన్నంటి ఉన్న ప్రతి కార్యకర్త, ప్రతి నాయకునికి ఎంతో రుణపడి ఉంటానని, ఈ మూడు రోజులు అత్యంత కీలకమని, ఏమాత్రం అలసత్వం లేకుండా కష్టపడాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, శ్రీకాంత్, గోపి, వెంకటేష్, ఆనంద్, పాండురంగ, విఠల్, మల్లికార్జున్‌గౌడ్, రాజిరెడ్డి, ఉదయ్, గణేష్ సుజాత, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఈటలను గెలిపించాలి

మల్లాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఆయన సతీమణి ఈటల జమున పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ గుల్మోర్ గార్డెన్స్‌లో శుక్రవారం కాలనీవాసులతో ఆమె సమావేశమయ్యారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేయడంతో పాటు మంత్రిగా రాష్ట్ర ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మోదీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. ఈటల మల్కాజిగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటారని తెలిపారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ముత్యంరెడ్డి, దొడ్డి యాదగిరి, బోదాసు మాధవి, నిర్మల, సబిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.


మల్లాపూర్ కాలనీవాసులతో ఈటల జమున

మల్కాజిగిరిలో ఈటలదే విజయం

కాప్రా, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి తదితరులు శుక్రవారం బీజేపీలో చేరారు. బేతి సుభాష్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతు ప్రకటించిన వీర శైవ లింగాయత్‌లు

మల్కాజిగిరి, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి నియోజకవర్గంలో వీరశైవలింగాయత్‌లు తమ మద్దతును బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ప్రకటించారు. ఈ మేరకు వీరశైవలింగాయత్ సమాజం అధ్యక్షుడు ఆలూరే ఈశ్వర ప్రసాద్ మల్కాజిగిరిలోని తన నివాసంలో వీరశైవలింగాయత్‌లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులు, ప్రజల మనిషి, సమస్యల పరిష్కారంలో అనుభవం కలిగిన ఈటల రాజేందర్‌కు తమ సమాజం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారుగా మూడు వేల కుటుంబాలు ఉంటాయని, ఈ మూడువేల కుటుంబాలు సైతం బీజేపీకి పూర్తి మద్దతుగా తెలుపుతామని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా కాబోతున్నారని, కేంద్రంలో బీజేపీ ప్రధానిగా మోదీ సర్కార్ ఉంటేనే దేశపురోభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు లింగాయత్‌లు పాల్గొన్నారు.

మాదిగల ఓట్లు కొల్లగొట్టేందుకు

బీజేపీ కుట్ర

ప్రొ. గాలి వినోద్ కుమార్

తార్నాక, మే 10 (ఆంధ్రజ్యోతి) : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ, మాదిగ ఉపకులాల ఓట్లు కొల్లగొట్టేందుకే బీజేపీ ఎస్సీ వర్గీకరణ పేరుతో మోసం చేయాలని కుట్ర చేస్తుందని దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం తార్నాకలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, పది సంవత్సరాలు గడుస్తున్నా కనీసం ఆర్డినెన్సును కూడా తీసుకురాలేదని ఎద్దేవ చేశారు. గత పది సంవత్సరాలుగా అనేక కఠినమైన చట్టాలను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం, దళితులకు సంబంధించిన వర్గీకరణ చట్టాన్ని ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.